తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
08 జనవరి 2026
పేజీలు : 8

## జమ్మికుంట,హుజురాబాద్ మున్సిపాలిటీలను

# బీజేపీకి అప్పగించండి

○ఎయిర్ పోర్ట్ తరహాలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ను ఆధునీకరిస్తాం.. ○నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం.. ○జమ్మికుంట కాలేజీ స్టేడియానికి రూ.6.5 కోట్లు నిధుల మంజూరయ్యాయి.. ○అతి త్వరలోనే టెండర్ ప్రాసెస్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం.. ○ కేంద్ర నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం..

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..



**జమ్మికుంట, జనవరి 7 (జనంసాక్షి):** హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజ&ఞప్తి చేశారు.రాష్ట్రంలో ఆయా మున్సిపాలిటీలల్లో బీజేపీ అధికారంలో లేకపోయి నప్పటికీ కేంద్రం నుండి ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు.అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమృత్ పథకంలో చేర్చి కరీంనగర్ తరహాలో ఆధునీకరించ బోతున్నామని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కాలేజీ స్థలంలో సింథటిక్ స్టేడియం నిర్మాణానికి రూ.6.5 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక ఆర్డీవో, తహసిల్దార్ తో కలిసి కాలేజీ స్థలాన్ని పరిశీలించామన్నారు.సింథటిక్ స్టేడియం నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందితో సమావేశమై వారి సూచనలను తీసుకున్నామన్నారు. జమ్మికుంటలో స్టేడియం నిర్మించాలని గతంలో అనేక ప్రతిపాదనలు వచ్చాయని, వాటిని కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయను కలిసి ఆ ప్రతిపాదనలు అందజేశానని,వారు

మిగతా 7లో

### నిబంధనల ప్రకారం ఇసుక కేటాయించాలి
### కొత్తపల్లి ఇసుక క్వారీ తనిఖీ
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## ఇసుక అక్రమ రవాణా చేస్తే

# కఠిన చర్యలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 07 (జనంసాక్షి) :** ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇసుక క్వారీ నిర్వహించాలని, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి పరిధిలోని ఎల్ఎండి రిజర్వాయర్ జలాల నుండి పూడికతీత, పూడిక నుండి ఇసుక వేరు చేసే విధానాన్ని, ఇసుక క్వారీ నిర్వహణను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి పరిశీలించారు. దిగువ మానేరు జలాశయంలో 0.3 టీఎంసీల సామర్థ్యంలో పేరుకుపోయిన పూడికను తొలగించే కార్యక్రమంలో భాగంగా ఈమోట్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ పూడకతీత పనులను చేపట్టింది. పూడిక నుండి వచ్చిన ఇసుకను వేరు చేస్తూ టీజీఎండిసి పర్యవేక్షణలో వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్న విధానాన్ని కలెక్టర్, సిపి పరిశీలించారు. క్వారీ నుండి ఇసుక లోడింగ్, వేయింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. రికార్డులు, వే బిల్లులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిర్దిష్ట పరిమితికి మించి ఇసుక తరలిం చినా, కేటాయించిన వాహనాలు కాకుండా ఇతర వాహనాలు క్వారీలోకి వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనం వివరాలు, లోడింగ్ పరిమితి, వేబిల్లులు వంటివి రికార్డు చేయాలని తెలిపారు. నిర్దిష్ట వేళల తర్వాత ఇసుక లోడింగ్ చేయరాదని అన్నారు. సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ... లోడింగ్ వేయింగ్ సమయంలో నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలని అన్నారు. సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఇసుక కేటాయింపు ఉండాలని, తనిఖీల్లో అక్రమాలు బయటపడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిఈఈ శ్రీనివాస్, ఏఈఈ సంజన, ఏఈ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనకు

# ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్





5లో

## కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను

# తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**ఎడపల్లి, జనవరి 7 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న తరగతి గదులు, వసతి గృహ సౌకర్యాలు, పారిశుద్ధ్య వసతులు, త్రాగునీటి సరఫరా మరియు సాధారణ నిర్వహణ అంశాలను జాగ్రత్తగా పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడి విద్యా కార్యకలాపాలు, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల అమలుపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే కిరాణా సరుకుల నాణ్యత మరియు నిల్వలను పరిశీలించి, పట్టికలు, రికార్డుల నిర్వహణ, హాజరు తదితర చట్టబద్ధ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి, కేజీవిపి ప్రిన్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన సర్పంచ్ జంగిటి అంజయ్య



తంగళ్ళపల్లి జనవరి - 07 (జనం సాక్షి) తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో యువతకు క్రికెట్ పోటీలను సర్పంచ్ జంగిటి అంజయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు హాజరయ్యారు. క్రీడాకారుల పరిచయం అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడలు మానసిక,శారీరక దృఢత్వాన్ని,ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతాయని గెలుపోటములు సహజమని సూచించారు. ఈ టోర్నీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా 10వేలు,రెండవ బహుమతిగా 5వేల రూపాయలు సర్పంచ్ జంగిటి అంజయ్య విజేతలకు అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోన్ల శ్రీశైలం, దేవుని నరసయ్య, బల్లెపు దేవయ్య, కిషన్, దేవుని రమేష్, బిక్షపతి, మల్లేశం గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

### ఎవరు కూడా అధైర్య పడవద్దు

## ప్రజా ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారం చేస్తాం



గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక గాంధీనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళ బిగ్ బాస్ స్వశక్తి సహకార సంఘాల మహిళలతో రామగుండం ఎమ్మెల్యే సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూమహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. స్వశక్తి సహకార సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆత్మవిశ్వాసంతో నిలబడుతున్నారని అభినందించారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల సాధికారతే తన ప్రధాన లక్ష్యమని, ఎల్లప్పుడూ స్వశక్తి సంఘాల వెంట ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో స్వశక్తి సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

### కేటీఎస్‌లో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

## 'అరైవ్ అలైవ్' కార్యక్రమం




గోదావరిఖని, జనంసాక్షి :స్థానిక మార్కండేయ కాలనీలోని కేటీఎస్ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అలైవ్' అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.ఐ. రాజేశ్వరరావు, ఎస్.ఐ. హరి శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రహదారి భద్రతా నియమాలను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంతో ముఖ్యమని వారు హితవు పలికారు.విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, వారు తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. పోలీసు అధికారుల అమూల్యమైన సూచనలతో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సాగి, విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సర్పంచి బిల్లం మురళి



ముస్తాబాద్ జనవరి 7 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామ సర్పంచ్ బిల్లం మురళి బస్సు స్టాండ్ మెన్ రోడ్ లో పరిసరా ప్రాంతం లో గుంతలు నింపడం జరిగింది. 1 వ వార్డు, 7 వ వార్డు, 8 వ వార్డు లను సందర్శించి కాలనీలను ఇంటింటా పరిశుభ్రత పాటించాలి వాటర్ ట్యాంక్ లను ను, ఇంకుడు గుంతలను పరిశీలించడం జరిగింది. కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో కార్యదర్శి సందీప్, వార్డు మెంబర్లు సాకత్ సోని, సురేష్, కారోబార్ వేణు గోపాల్ రావు, కాలనీ వాసులు గ్రామ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే




ముస్తాబాద్ జనవరి 7 (జనం సాక్షి)సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే చైతన్యం అవసరం.ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదివితేనే విజయాలు సాధ్యమవుతాయి.ముస్తాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ వారి సౌజన్యంతో మండల పరిధిలోని జెడ్ పి హెచ్ స్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ప్రారంభించారు.వైద్య శిబిరానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభించగా,పెద్ద సంఖ్యలో విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఆరోగ్య సమస్యలపై వైద్య నిపుణులు విద్యార్థులకు పలు సూచనలు చేయడం జరిగింది.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.విద్యార్థులు శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో మంచి ఫలితాలుసాధించగలరని తెలిపారు.చిన్న వయస్సులోనే ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం,క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో కష్టపడి చదివితేనే జీవితంలో విజయాలు సాధ్యమవుతాయని,చదువుతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ అలవర్చుకోవాలని హితవు పలికారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా మోసాలకు దూరంగా ఉండాలని,సైబర్ నేరగాళ్ళు ప్రస్తుత సమాజంలో ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ ల ద్వారా మోసం చేస్తున్నరని,వాటిపట్ల అప్రమత్తతోవ్యవహరించాలనిసూచించారు.విద్యార్థులు సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత విషయాలు సామాజిక మాధ్యమాల్లో పంచుకువద్దని తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులలకు, ఉపాధ్యాయులు, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.సైబర్ నేరాలకు మోసపోయిన వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి.కాల్ చేసి ఫిర్యాదులను చేయాలన్నారు.సైబర్ నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని మోసపోయిన వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన యెడల,మోసపోయిన డబ్బు ఎక్కువ శాతం తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇబ్బంది పెడుతున్న సమస్యలు బ్లెడ్ సమస్య . కంటి సమస్యలు. ఈనేపథ్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు సాధారణ వైద్య పరీక్షలు,కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య సూచనలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ యాజమాన్యంతో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు , సిబ్బందికి ,సురభి వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బంది,జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో సి.ఐ మొగిలి, మండల విద్యాధికారి రాజిరెడ్డి,ఎస్.ఐ గణేష్, డాక్టర్లు చంద్రశేఖర్ రావు, శ్రీకాంత్ , అనురాధ,స్రవంతి,సురభి వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు , జాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆయన కళ్లు సజీవం.... మరో ఇద్దరిఅంధులకుచూపు



యైటింక్లయిన్ కాలనీ జనవరి 07 (జనంసాక్షి) : సింగరేణి ఓసీపీ-3 ప్రాజెక్టు బేస్ వర్క్‌షాప్‌లో వంగ భద్రయ్య (45) విధులు నిర్వహిస్తుండగా బుధవారం గుండె పోటుతో మృతి చెందాడు. మృతుడు పోతన కాలనీలో బ్లాక్ నెం. 72, క్వా.నెం. ఎమ్‌డి-696 క్వార్టర్‌లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. మృతుని కళ్లు దానం చేయాలనే సంకల్పంతో సదాశయ ఫౌండేషన్ సంప్రదించగా కాలనీ పట్టణ అధ్యక్షుడు వెల్ది అనంత రాములు తెలుపగా వారు ఇంటి పెద్దను కోల్పోయిన దుఃఖంలో కూడా పెద్ద మనసుతో నేత్రదానానికి అంగీకరించి, నేత్రదానం చేశారు. ఈ నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి, హైదరాబాద్ పంపించడం జరిగిందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కళ్లు దానం చేసిన వారి కుటుంబ సభ్యులైన భార్య శ్రీదేవి, కుమార్తెలు గార్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శిలింగమూర్తి, వెల్ది అభినందనలు తెలిపారు.

## ఆర్జీ-3 జీఎంగా పదోన్నతి పొందిన మధుసూధన్‌కు సన్మానం

యైటింక్లయిన్ కాలనీ జనవరి 07 (జనంసాక్షి) : సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ సేఫ్టీగా విధులు నిర్వహిస్తున్న సుంకర మధుసూధన్ ఆర్జీ-3 జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా బుధవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధుసూధన్‌ని ఇంచార్జీ జీయం మాలోత్ రాముడు శాలువాతో సత్కరించి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(ప) పి. అరవింద్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డీజీఎం(పర్సెస్) రాంచంద్ర, డీజీఎం (సర్వే) ఉజ్వల్ బంధోపాధ్యాయ, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, ఎస్టేట్ అధికారిణి జే. సునీత, ఐటి మేనేజర్ అశ్విని, పిఎటుజీయం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



### వికలాంగుల విద్యార్థులు అందరితో సమానంగా చూడాలి ఎంఈఓ రాజి రెడ్డి



ముస్తాబాద్ జనవరి 7 (జనం సాక్షి)ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ మండలం లోని వివిధ పాఠశాలలో ఉన్న వికలాంగుల విద్యార్థులను కూడా అందరితో సమానముగా చూడాలని తెలిపారు, అలాగే ప్రతి శుక్రవారం మండల వనరుల కేంద్రంలో జరిగే ఫిజియోథెరపీ క్యాంపుకు అందరు హాజరు కావాలని అన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి గాని స్థానిక వార్డు సభ్యులు రంజాన్ నరేష్, శీలం వెంకటేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ఐఆర్పి గౌతమ్ మేడం ఎంఆర్సి సిబ్బంది రాజేందర్, రమాదేవి సిఆర్పిలు పాల్గొన్నారు.

## సర్పంచ్ శ్రీనివాసును సన్మానించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి

ముస్తాబాద్ జనవరి 7( జనం సాక్షి)ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామ నూతన సర్పంచ్ మెంగని శ్రీనివాస్ ఉప సర్పంచ్ పల్లె ఆనందు , వార్డు సభ్యులు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రవికుమార్, పంచాయతి కార్యదర్శి, కరోబార్ రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది నూతన పాలకవర్గం గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# దేవన్‌పల్లి వార్డుల నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణం దేవన్‌పల్లి పరిధిలోని వార్డ్ నంబర్లు 9, 10, 11, 12, 34, 35 నుంచి భారీ సంఖ్యలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీజేపీ యువమోర్చా జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ నీలం చంద్రశేఖర్ తోపాటు బిజెపి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆత్మీయంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.పేదలు, రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు.రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని అన్నారు.గత ప్రభుత్వాల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాటికి ప్రత్యామ్నాయంగా ప్రజా సంక్షేమ పాలనను అందించేది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు.కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, రహదారులు, మౌలిక వసతులు, విద్యా-వైద్య రంగాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలు నచ్చి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరడం ఆనందకరమని, ఇది ప్రజల విశ్వాసానికి నిదర్శనమని షబ్బీర్ అలీ అన్నారు.అనంతరం పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని అన్నారు.కేంద్ర, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పాలనలోనే నిజమైన అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి కొత్తగా చేరిన ప్రతి కార్యకర్త కృషి కీలకమని చెప్పారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ప్రజల కోసం పనిచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



## సర్వేతోనే కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపిక

**ఆర్మూర్,జనవరి 7( జనంసాక్షి):**రానున్న ఆర్మూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏబి చిన్నా,మార చంద్రమోహన్ , ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సి కన్వెన్షన్ హాల్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయి బాబా గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ వార్డులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థుల పత్రాలను స్వీకరించారు.వార్డు అభ్యర్థుల ఎంపికను అత్యంత పకడ్బందీగా చేపడుతామన్నారు.ప్రతి వార్డు నుండి వచ్చిన అభ్యర్థుల స్వీకరణల ఆధారంగా సర్వే నిర్వహించి కౌన్సిలర్ అభ్యర్థి తుది జాబితాను ప్రకటిస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ,సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని వార్డులో విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ లు సంజయ్ సింగ్ బబ్లు,పండిత్ పవన్,అయ్యప్ప శ్రీనివాస్,మాజీ వైస్ చైర్మన్ లు లింగ గౌడ్,మున్నా భాయ్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్,ఇస్సాపల్లి సర్పంచ్ విఠం జీవన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖందేష్ శ్రీనివాస్,మహమూద్ అలీ,జాంబీ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ సత్యం, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా హెల్త్ కార్డుల పంపిణీ



**గంభీరావుపేట జనవరి 7 (జనం సాక్షి );**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఆటో డ్రైవర్లకు కేటీఆర్ ఆత్మీయ భరోసాగా 146 ప్రమాద భీమా హెల్త్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు కేటీఆర్ ఆత్మీయ భరోసా కల్పించి ప్రమాద భీమా, చల్మెడ హెల్త్ కార్డులను పంపిణి చేయడం జరిగిందని తెలిపారు రానున్న రోజులలో ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాలీ ఆటో కార్మికులకు ప్రమాద భీమా హెల్త్ కార్డు అందించాలని ఆలోచనలో కేటీఆర్ ఉన్నట్లు తెలిపారు బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్లకు అండగా ఉంటుందని అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లిపోయాయని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య జిల్లా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్ బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు మెంగళ శ్రీనివాస్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు అల్లే శ్రీనివాస్ సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నాగపురి బాలరాజ్ గౌడ్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు స్థానిక ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ భూపతి సురేందర్ ఆటో యూనియన్ మండల అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ తో పాటు వివిధ గ్రామాలలోని సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆటో కార్మికులు పాల్గొన్నారు

## మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గంట మల్లేశం




**చందుర్తి ( జనం సాక్షి ):** తనపై నమ్మకంతో ఎన్నుకున్న ఉపసర్పంచ్ లకు ఎల్లవేళలా నమ్మకంతో ఉంటానని . ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని నూతనంగా ఎన్నికైన మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గంట మల్లేశం అన్నారు. బుధవారం సనుగుల గోవింద రాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో ఉపసర్పంచ్ ల ఫోరం నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా గంట మల్లేశం(జోగాపూర్), ఉపాధ్యక్షులుగా పూదూరి జీవన్ రెడ్డి ( నర్సింగపూర్), ప్రధాన కార్యదర్శి గా సలేంద్ర సుజాత (అనంతపల్లి ), కోశాధికారిగా ఏరెడ్డి ప్రవీణ్ రెడ్డి ( మరిగడ్డ), సలహాదారులుగా గుండెకార్ల రాములు ( రామారావుపల్లి),మహేందర్ రెడ్డి ( ఆశీరెడ్డిపల్లి),పల్లపు ఇస్సాక్ ( బండపల్లి ),దశరథం ( కట్టాలింగంపేట ), కార్యవర్గ సభ్యులుగా బత్తుల క్రాంతి ( చందుర్తి ), పిట్టల రాజు( కొత్తపేట), నునావత్ భీక్యా ( దేవుని తండా), శనిగరపు స్వామి ( సనుగుల ),లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గంట మల్లేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా మండల ఉపసర్పంచ్ లకు ఎలాంటి సమస్యలు ఉన్న తాను ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో లూయీ బ్రెయిన్ 217 వ జన్మదిన వేడుకలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7 (జనం సాక్షి)**బుధవారం కలెక్టర్ కార్యాలయం లోని మీటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లూయీ బ్రెయిల్ 217 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్. ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన లూయీ బ్రెయిల్ తన చిన్నతనంలో నే కంటి చూపును కోల్పోయిన తర్వాత తానే స్వయంగా ఒక లిపిని కనుగొని ఎంతో మంది అందులకు ఉపయోగపడేలా చేసి వారి జీవితాలలో వెలుగులను నింపాడు అని అన్నారు. లూయీ. బ్రెయిల్ జన్మ దినాన్ని పురుస్కరించుకొని హాజరైన అంద వికలాంగులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా న్యాయ సేవ అదికారిని నాగరాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రావడం చాల అందంగా ఉందని మరియు అంధులు ఎవ్వరు కూడా దేనికి కూడా అధైర్య పడకుండా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నాడు.అదే విధంగా ఈ కార్యక్రమానికి హాజరైన అంధులు పాటలు పాడటం మరియు తబల వ్రాయించడం. చుసిన కలెక్టర్ వారికి మంచి నైపుణ్యత ఉందని అన్నారు. వారు ఇదే విధంగా వారి నైపుణ్యాన్ని పెంచుకోవాలని ముందుకు సాగాలని వారికి సూచించారు. అదే విధంగా వివిధ సంఘాల నాయకులూ మాట్లాడుతూ జిల్లాలో లూయీ బ్రెయిల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ విన్నవించగా ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తూ జిల్లా సంక్షేమ అధికారిని విగ్రహాన్ని నెలకొల్పుటకు అదేశించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల, మహిళా కమిషన్ మెంబర్ సుధాం లక్ష్మి,సూపరిండెంట్ అరుణ్ భాస్కర్, వికలాంగుల సంఘాల నేతలు, హరిసింగ్, కుమ్మరి తదితరులు పాల్గొన్నారు.ద

## ఆర్.జి.త్రీ ఏరియా జనరల్ మేనేజర్ గా బాధ్యతలను చేపట్టిన: ఎస్.మధుసూదన్



**రామగిరి జనం సాక్షి:01**సింగరేణి సంస్థ రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ గా బుధవారం ఎస్. మధు సూదన్ పదవి బాధ్యతలను చేపట్టారు. వారికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రస్తుతం రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.మధుసూదన్ బదిలీ పై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా వచ్చారు. వారు మాట్లాడుతూ అందరం సమష్టి కృషితో విధులు నిర్వహిస్తు భద్రత, నాణ్యతతో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిం చుకోవాలని అన్నారు.

## పన్నూర్ గ్రామ సర్పంచ్‌ను సన్మానించిన డీపీఓ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూర్ గ్రామప ంచాయతీ కార్యాలయాన్ని డీపీఓ వీరబుచ్చయ్య సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ని శాలువాతో సన్మానించినా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని డీపీఓ సూచించారు. అనంతరం డీపీఓ వీరబుచ్చయ్య ని సర్పంచ్ చిందం మహేష్ కృతజ్ఞతలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో పన్నూర్ గ్రామ కార్యదర్శి బుక్యే ప్రేమలత పాల్గొన్నారు.

## క్షత్రియ యువజన సమాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు



**ఆర్మూర్, జనవరి 7 ( జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో క్షత్రియ యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతే సంతోష్, దుమాని నీరజ్ లు 2026 క్యాలెండర్ లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ యువజన సమాజ్ 2006 సంవత్సరానికి క్యాలెండర్ లను ఆవిష్కరించిందని, వీటిని తాము ఇంటింటికి పంపిణీ చేస్తామన్నారు. తమకు ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. యువజన సమాజ్ ఆధ్వర్యంలో రాబోయే రోజులలో మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కాందేశ్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు పడాల్ గణేష్, పండిత్ ప్రేమ్, సమాజ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్, యువజన సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవి ప్రశాంత్, కోశాధికారి కర్తన్ విశాల్, ఉపాధ్యక్షులు బచ్చేవాల్ శ్రీకాంత్, పోహార్ కిరణ్, బొచ్కర్ నిఖిల్, జిపి నిఖిల్, పండిత్ శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి గటడి రాజేష్, జికె మణిదీప్, జెస్సు అజయ్, కాందేశ్ శ్రీకాంత్, పోహార్ సాయికిరణ్, ఆటల కార్యదర్శి బచ్చువాల్ ప్రశాంత్, విద్యా కార్యదర్శి క్రాంతి, సాంస్కృతిక కార్యదర్శి దొండి సాయి, వ్యాయామ కార్యదర్శి జనార్ధన్ శ్రీకర్, కార్యనిర్వహణ కార్యదర్శి బచ్చేవాల్ రెడ్డి ప్రణవ్, పండిత్ నిఖిల్, క్షత్రియ సమాజ్ మాజీ సభ్యులు, యువజన సమాజ్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## హంగర్గ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్



**బోధన్, జనవరి 7 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం హంగర్గ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ ఎండి ఇస్మాయిల్ ఖాన్, కార్యదర్శి షేక్ జహీర్ లు సందర్శించారు. ఈ మేరకు పిల్లలకు, గర్భవతులు, బాలింతలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్ పిల్లలు చాలా యాక్టివ్ గా ఉండడంపై హర్షం వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రంను సమయపాలన పాటించాలని, ప్రభుత్వ అందించే అన్నింటిని సకాలంలో అందించాలని సర్పంచ్ ఎండి ఇస్మాయిల్ ఖాన్ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బి సరిత, వి వినోద, జె సంగీత తదితరులు ఉన్నారు.

## లోక బాపురెడ్డిని పరామర్శించిన చల్మెడ, జీవన్ రెడ్డి

**కథలాపూర్, జనవరి 7(జనం సాక్షి)**కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట గ్రామానికి చెందిన రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి తల్లి లోక నరసవ్వ అనారోగ్యంతో తెల్లవారు జామున మృతి చెందడంతో వారిని, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మరియు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ముందుగా లోక నరసవ్వ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట ఏనుగు మనోహర్ రెడ్డి, భూమ రెడ్డి, రాఘవ రెడ్డి, మామిడిపల్లి రవి,సర్పంచులు మహేందర్ రెడ్డి,నాగం భూమయ్య, గంగరాజం, మండల నాయకులు కిరణ్ రావు,పోతు శేఖర్, సాగర్రావు,మహేందర్, కిరణ్, ముజీబ్, నర్సయ్య, సత్యం, ప్రతాపరెడ్డి తదితరులు ఉన్నారు.



## ఉపాధ్యాయుడుపై పోలీసులకు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు

**ఎంఈఓ పై చర్యలు తీసుకోకుంటే ఆందోళన తప్పదు**

**పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పి మోహన్ రెడ్డి**

**ఎస్టియు జిల్లా అధ్యక్షులు సి శ్రీకాంత్**



**ఎడపల్లి, జనవరి 7 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీలో ఏక ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న భూపతి రాజుపై ఈనెల 5వ తేదీన వ్యక్తిగత కక్షతో అతని విధులకు ఆటంకపరుస్తూ ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేసిన మండల విద్యాశాఖ అధికారి శివలింగ గాలప్పపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుంటే ఆందోళన తప్పదని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పి మోహన్ రెడ్డి ఎస్టియు జిల్లా అధ్యక్షులు సి శ్రీకాంత్ లు స్పష్టం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇన్చార్జి మండల విద్యాశాఖ అధికారిగా ఉంటూ ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేయడం సిగ్గుచేటు అన్నారు. ఉపాధ్యాయులు తప్పిదం చేస్తే పిలిపించి మాట్లాడింది పోయి మాట్లాడాల్సింది పోయి ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇలాంటి అధికారుల వల్ల ఉపాధ్యాయ వ్యవస్థ దిగజారుతుందని అయితే వడ్డెర కాలనీలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు భూపతి రాజు విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు పనిభారం అధికంగా అవుతుందని అయినప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మెరుగైన విద్యను అందిస్తున్నారన్నారు. అయితే సమస్య ఉంటే జిల్లా విద్యాశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలే గాని ఇలా పోలీసులకు ఫిర్యాదు చేయడం ఇన్చార్జి ఎంఈఓ పనితీరుకు అద్దం పడుతుందన్నారు. ఈ మేరకు ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి గాలప్పపై అధికారులు చర్యలు తీసుకోకుంటే అన్ని ఉపాధ్యాయ సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కిషన్, పిఆర్టియు ఎడపల్లి మండల అధ్యక్షులు సాయరెడ్డి, ఎస్టియు మండల అధ్యక్షులు యూసుఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, కె బాలేశం తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గుండె వైద్య శిబిరం



**మెట్‌పల్లి,జనవరి,7( జనంసాక్షి)**పెరుగుతున్న గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, స్థానికంగా నాణ్యమైన కార్డియాలజీ సేవలు అందించేందుకు హైదరాబాద్ హైటెక్ సిటీ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో గుండె వ్యాధులపై ప్రత్యేక వైద్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నితిన్ అన్నారపు పాల్గొని, గుండె సమస్యలతో బాధపడుతున్న రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు మరియు మార్గదర్శకత్వాన్ని అందించారు. మెట్‌పల్లి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే నిపుణుల సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నితిన్ అన్నారపు మాట్లాడుతూ గుండె జబ్బులు ఉన్నవారు లేదా గుండె సంబంధిత లక్షణాలు కనిపించే వారు సరైన సమయంలో నిపుణుల సలహా తీసుకోవడం ఎంతో కీలకమని నడిచేటప్పుడు ఆయాసం రావడం, ఛాతిలో భారంగా అనిపించడం, దవడ లేదా చేతులకు నొప్పి వ్యాపించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా బీపీ, షుగర్, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు క్రమం తప్పకుండా గుండె పరీక్షలు చేయించుకోవాలి. ప్రత్యేక కార్యక్రమం ద్వారా అనేక మంది రోగులు ప్రయోజనం పొందారని, భవిష్యత్తులో కూడా ఇటువంటి వైద్య సేవలను కొనసాగిస్తామని మెడికవర్ హాస్పిటల్స్ ప్రతినిధులు తెలిపారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

### మాజీ జడ్పీటీసీ నాగం కుమార్



**చందుర్తి( జనం సాక్షి ):** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. బుధవారం సనుగుల గ్రామంలోని గోవిందరాజుల స్వామి ఆలయ ఆవరణలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు వ్యక్తిగత భేదాభిప్రాయాలు పక్కనపెట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడుతూనే, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కార్యకార్తలందరుపార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతు పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందే దిశగా కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి,బొజ్జ మల్లేశం, అవారు రమేష్,కటకం మల్లేశం,దూది మనీషా శ్రీనివాస్,మొకనపెల్లి దేవరాజు,చిలుక బాబు,నాయకులు గొట్టె ప్రభాకర్, వివిధ గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరిలో ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన

**బోధన్, జనవరి 7 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం బర్దిపూర్ గ్రామంలో బుధవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారుసీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్, డ్రం సీడర్ వాడకంతో నేరుగా వరి విత్తడం, తడి-పొడి పద్ధతి తో (ఏ డబ్ల్యుడి పైపు) నీటి యాజమాన్యం వంటి ఉపయోగాల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. ఈ ఆధునిక పద్ధతుల ద్వారా పెట్టుబడి భారం తగ్గడం కూలీల ఖర్చు సుమారుగా 8,000 వరకూ ఆదా కావడం సాగు సమయంలో సమయమంతా ఆదా కావడం ఏ డబ్ల్యు డి పద్ధతిలో నీటి వినియోగం నియంత్రణలో ఉండడం వంటి ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. వాతావరణాని కాపాడడం, వరి పొలం లో విషవాయువులను తాగించడం అలాగే భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించు కోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. మెట్టు దుక్కి భూముల్లో ఈ పద్ధతులు అనుసరిస్తే, సమయం ఆదా కావడంతో పాటు చీడపీడల నివారణ కూడా సులభంగా చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ సర్పంచ్ గోనే అమూల్య మహేష్, ఏరియా మేనేజర్లు అరుణ్, రాకేష్, శ్రీనివాస్, సిఎఫ్ సందీప్, రైతులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి:జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**రాయికల్ జనవరి 7(జనంసాక్షి):**
డ్రగ్స్, మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించి భావితరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం రాయికల్ మండల కేంద్రంలో గల ఆర్ఆర్ గార్డెన్స్ లో జిల్లా పోలీస్ శాఖ మరియు రాయికల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... డ్రగ్స్, మాదకద్రవ్యాలకు బానిసలవడం వల్ల యువత భవిష్యత్తు పూర్తిగా నాశనం అవుతుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, మంచి చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబాలు విచ్ఛిన్నం కావడం,నేరాలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, రాబోయే రోజుల్లో మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలక పాత్ర పోషించేది నేటి తరం విద్యార్థులేనని పేర్కొన్నారు. విద్యార్థుల దృష్టి పూర్తిగా తమ విద్య, కెరీర్‌పై ఉండాలని, నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వైపు



ఆకర్షితులు కాకూడదని సూచించారు. అధిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు మత్తు పదార్థాలను ఆశ్రయించకుండా, సానుకూల మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు. స్నేహితుల ఒత్తిడితో చెడు మార్గాల వైపు అడుగులు వేయరాదని హెచ్చరించారు. మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తోందని, అందులో భాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతోందని అన్నారు. మత్తు పదార్థాల నివారణ కోసం యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి "యాంటీ డ్రగ్స్ సోల్జర్" లుగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను స్నేహితులు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు



పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ,వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎవరైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. డ్రగ్స్ లేని సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులే సమాజానికి మార్గదర్శకులని పేర్కొన్నారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి అవగాహన పెంపొందించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో"మేము డ్రగ్స్ తీసుకోము. మా బంధుమిత్రులు, స్నేహితులు, చుట్టుపక్కల వారు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూసుకునే బాధ్యత మాదే, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి





వారికి అవగాహన కల్పిస్తాము"అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్, డీఎస్పీ రఘు చందర్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐలు సుధీర్ రావు, గీత, కృష్ణ, ఎంఈఓ రాఘవులు, ఎంఆర్ఓ నాగార్జున, జేఏసీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్,పాత్రికేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ-విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట,హుజురాబాద్ మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి

రూ. 6.50 కోట్లు మంజూరు చేశారని, అవసరమైతే మరిన్ని నిధులు తెచ్చి స్టేడియం నిర్మిస్తాం అని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా మోదీ ప్రభుత్వం కాగితాలకే పరిమితం కాదని,వెంటనే టెండర్ ప్రాసెస్ స్టార్ట్ చేసి పనులు ప్రారంభిస్తాం అన్నారు.అట్లాగే కాలేజీకి సంబంధించి కొంత స్థలాన్ని కబ్జా చేశారని ఫిర్యాదులు వచ్చాయని, కబ్జాలకు నేను పూర్తి వ్యతిరేకం అని,ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల స్థలాల జోలికి వస్తే ఉక్కుపాదం మోపుతాం అన్నారు.గతంలో కరీంనగర్ లో ఇలాగే కొందరు చేస్తే పోలీసులు ఏ విధంగా వ్యవహరించారో మీకు తెలుసని, జమ్మికుంట లోనూ కబ్జాలపై చర్యలు తప్పవని అలాగే ప్రభుత్వ కాలేజీ స్థలాన్ని కాపాడతానని అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఛైర్మన్ బీజేపీ కాదు, రాష్ట్రంలో అధికారంలో లేము,అయినా కేంద్ర మంత్రిగా జమ్మికుంటతో పాటు హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నానని,ఇటీవల జమ్మికుంటతో పాటు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువైన మెడికల్ ఎక్విప్మెంట్స్ ను అందజేశామని, వీటితోపాటు



నియోజకవర్గంలో అనేక కుల సంఘాలకు,గుడి కోసం,బడి కోసం నిధులిచ్చాం అన్నారు.ఈజీఎస్ పేరుతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, జమ్మికుంట పేరుకే మున్సిపాలిటీ కానీ అభివృద్ధి లేదన్నారు. వర్షాల్లొస్తే మునిగిపోయే కాలనీలు చాలా ఉన్నాయని, అభివృద్ధికి సహకరించే వారు లేరని, కనీసం ప్రతిపాదనలు కూడా పంపే వారు లేని పరిస్థితి ఉందన్నారు. అందుకే కోరుతున్నా జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు. మిామల్లే నేను ఎంపీగా గెలిచానని,మోదీ నన్ను కేంద్ర మంత్రిని చేశారని,ఈ పదవి ద్వారా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, కరీంనగర్ తరహాలో జమ్మికుంట రైల్వే స్టేషన్



ను అమృత్ పథకంలో చేర్చి ఎయిర్ పోర్టు తరహాలో తీర్చిదిద్దుతానని అన్నారు.జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా మారుస్తానని బోటింగ్,పార్క్ సౌకర్యం కల్పించడంతోపాటు అహ్లాదకరంగా తీర్చిదిద్దుతా నాని అన్నారు.ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి ఎవరికి మున్సిపాలిటీని అప్పగిస్తే అభివృద్ధి చేస్తారో, కేంద్రం నుండి నిధులు ఎవరు తీసుకొస్తారో ఆలోచించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా కూడా లేదని,ఇప్పటి వరకు పైసా ఇవ్వలేదని,కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లేసి గెలిపిస్తే ఒరిగేదేమీ ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.. ప్రమాదాలను నివారించాలి

**మంథని, (జనంసాక్షి) :**
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు జనవరి 2026 భాగంగా తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాల నివారణకై బుధవారం మంథని లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఎగ్లాస్పూర్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారణపై ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థిని, విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు వారు డ్రైవింగ్ చేయవద్దని, వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయవద్దని, హెల్మెట్ ధరించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, సీట్ బెల్ట్ ధరించాలని అవగాహన కల్పించారు. తదుపరి విద్యార్థుల చేత సమిష్టిగా అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిఖిల్ రెడ్డి, పిఇటి రవి, కళాశాల ప్రిన్సిపల్ హెడ్మాస్టర్లు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు..



**ముత్తారం జనవరి 07 (జనంసాక్షి)**
ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేసినట్లు వైద్యాధికారి అమరేందర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు.డెంగీ జ్వరాలపై ప్రజలకు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు.పిల్లలకు అతిసారా వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఈ వ్యాధిపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### కథలాపూర్ ఎస్ ఐ కి బర్త్డే శుభాకాంక్షలు తెలియజేసిన బోధస్ అశోక్

**కథలాపూర్, జనవరి 7 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని స్థానిక ఎస్సై నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా 7వ వార్డ్ మెంబర్ బోధస్ అశోక్ మరియు బోధస్ కుల కుటుంబ సభ్యులు జలందర్, రాజేష్, రమేష్ గంగాధర్, ఎస్ ఐ ని కలిసి బర్త్డే శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## ఏకగ్రీవంగా వీణవంక ఉప సర్పంచుల ఫోరం మండలం అధ్యక్షుడిగా నామిని విజేందర్

**వీణవంక జనవరి 7 (జనం సాక్షి)**
వీణవంక మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా వల్బాపూర్ ఉప సర్పంచ్ నామిని విజేందర్ ను,ప్రధాన కార్యదర్శిగా హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మేక శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,నా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించినా మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గేల్లు శ్రీనివాస్ యాదవ్,మండల సీనియర్ నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,ఆయా గ్రామాల




సర్పంచులు అందే శ్రీమతి,జడల శ్రీకాంత్, అప్పల తిరుమల శంకర్,ఉప సర్పంచులు ఉయ్యాల రాజు,మడ్డి మహేష్,గాజుల రవీందర్,గొల్లపల్లి అనిల్,మాదాసి సంపత్, ఇల్లంతకుంట దేవస్థానం ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, రాసపెల్లి సంపత్,వావిలాల సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్తుల సమిష్టి సహకారంతో అభివృద్ధి బాటలో బండారుపల్లి సర్పంచ్ కాడి సాయిలు

**బోధన్, జనవరి 7 ( జనంసాక్షి ) :**
గ్రామంలో చేపట్టే ప్రతీ అభివృద్ధి పనుల విషయంలో సమిష్టి సహకారంతో ముందుకెళ్తానని బోధన్ మండలం బండారుపల్లి సర్పంచ్ కాడి సాయిలు స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన గ్రామ సభలో సర్పంచ్ కాడి సాయిలు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా ప్రభుత్వ అందించే విధులతో గ్రామంలో ఆవశ్యకమైన పనులను చేపట్టే విధంగా ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, భేషజాలకు వెళ్లకుండా అభివృద్ధి పనులలో గ్రామస్తులు తమ పూర్తి సహకారం అందించాలని సర్పంచ్ కాడి సాయిలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, కార్యదర్శి గంగామణి, గ్రామ పెద్దలు గణేష్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి సురక్షితంగా ఉండండి

❑ ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి ❑ ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి
❑ గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుకు సర్పంచులు ముందుకు రావాలి- ఏసీపీ మాధవి

**శంకరపట్నం జనవరి 07 (జనంసాక్షి):**
రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శంకరపట్నం మండల కేంద్రంలో కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి పాల్గొన్నారు. ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం హెల్మెట్ లేని వాహనదారులకు హెల్మెంట్ లను అందజేశారు. తనే స్వయంగా హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాన్ని నడిపి వాహనదారులకు ఆదర్శంగా నిలిచారు. స్థానిక ఎస్ఐ శేఖర్ రెడ్డి మండల ప్రజలకు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి, రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా హెల్మెట్లను అందజేయడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై చేపట్టిన చర్యలు అభినందనీయమని ఏసీపీ పెర్కొన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని 140 గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామ సర్పంచులు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సాంఘిక సేవాకర్త లు ముందుకు వస్తే తన వంతు సహాయం చేస్తానని చెప్పారు. గ్రామానికి వెయ్యి చొప్పున ప్రోత్సాహకం నగదును అందజేస్తానని తెలిపారు. గ్రామాల్లో నేరాలు, దొంగతనాలు నివారించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఎస్సై శేఖర్ రెడ్డికి సర్పంచ్ లు , ఉపసర్పంచ్ లు సహకరించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్, పోలీసు సిబ్బంధి వివిధ గ్రామాల సర్పంచులు కర్క శేఖర్ రెడ్డి, కొయ్యడ పరుశరాములు యాదవ్, ఊకంటి మాధవి దుర్గపు సుజాత, కొయ్యడ రజిత, పూదరి రాజు, మేద్దుల నాగలక్ష్మి, కొయ్యడ కుమార్ యాదవ్, వడ్లకొండ వినోద్, ఉప సర్పంచులు గొట్టె మధు, సింగిరెడ్డి సుభాష్ రెడ్డి, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు వాహనదారులు పాల్గొన్నారు.



## ఎమ్మెస్సీ ఫారంలో సర్పంచ్, ఉప సర్పంచ్ వర్గాల పరస్పర దాడులు



**ఎడపల్లి, జనవరి 7 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం ఎమ్మెస్సీ ఫారంలో ఓ స్థలం విషయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ వర్గాల పరస్పర దాడులు చేసుకున్నాయి. గ్రామపంచాయతీకీ సమీపంలోని ఓ స్థలంలో మహిళా శక్తి భవనాన్ని నిర్మించేందుకు సర్పంచ్ నోముల జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, కొంతమంది సభ్యులు తీర్మానం చేసినట్లు సమాచారం. దాంతో ఆ స్థలం విషయంలో ఉపసర్పంచ్ బషీర్ వర్గీయులు అక్కడ చదును చేసేందుకు వచ్చిన ట్రాక్టర్ ను అడ్డుకోవడంతో పాటు అందుకు సహకరించిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఇరు వర్గాల నాయకులు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ మేరకు ఇరు వర్గాలు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

## లంబాడిపల్లెలో కోతులను పట్టిస్తున్న సర్పంచ్ సంపత్ రెడ్డి..

### సర్పంచ్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్న ప్రజలు

**చిగురుమామిడి జనవరి 07 (జనంసాక్షి):**
లంబాడిపల్లె గ్రామంలో గత పది సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడద నుండి ప్రజలను రక్షించడానికి గ్రామంలో సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నుండి కోతులను పట్టడం ప్రారంభించారు. ఎన్నికలకు ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్న కోతలను పట్టిస్తున్నట్లు చెప్పారు. పట్టుకున్న కోతులను అడవుల్లో వదిలిపెడతామని చెప్పారు. భవిష్యత్తులో కోతుల బెడద లేకుండా ఇలాగే కోతులను పట్టడం జరుగుతుందని,కోతులను పట్టడానికి సహకరిస్తున్న గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ సందర్శన

**సదా శివనగర్ జనవరి 7 (జనం సాక్షి)**
సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి మర్కల్ ను మంగళవారం నాడు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ డా. వి. బాలకిష్టారెడ్డి గారు సందర్శించారు. ప్రిన్సిపల్ సి. శోభారాణి 2016లో ప్రారంభమైన కళాశాల ప్రగతిని వారికి వివరించారు. అధ్యాపకులతో మాట్లాడిన అనంతరం వారు విద్యార్థులతో చాలా సేపు ముచ్చటించారు. స్పూర్తిదాయకమైన వారి జీవిత ప్రస్థానాన్ని చెబుతూ ఉన్నత స్థితికి ఎదగడానికి లక్ష్యంతో కష్టపడడం తో పాటుగా గొప్ప వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలని అన్నారు. సాంకేతికత ఒక సామాజిక అవసరమని, అది ఎంత పెరిగినా నిరుద్యోగితకు కారణం కాదని కొత్తరకం ఉద్యోగాలు వస్తూనే ఉంటాయని విషయాన్ని తెలిపారు. డాక్టర్ రవితేజ ,డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ,ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ చుట్టూ ఉన్న జీవితం నుంచి మంచిని ఏ విధంగా గ్రహించాలో చెప్పారు. తమ పాటలతో పిల్లల్లో ఉత్సహాన్ని నింపారు. ఎన్నో పనుల మధ్య తీరిక చేసుకుని ప్రత్యేకంగా కళాశాలను సందర్శించి,మా అందరిలో ఒక నూతన ఉత్తేజాన్ని కలిగించారని ప్రిన్సిపల్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ సి మీనా లతో పాటుగా అధ్యాపక బృందం ,విద్యార్థులు వారికి ధన్యవాదాలు తెలిపారు.




## పరామర్శించిన మాజీ జడ్పిటిసి రాజేశ్వరరావు

**సదా శివనగర్ జనవరి7 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం యాచారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లచ్చిరాం నాయక్ భార్య అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు టిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యానికి గురైన హైదరాబాదులో వైద్య శిక్షలు చేయించుకొని ఇంటికి తిరిగి రావడంతో బుధవారం ఆయన ఇంటికి వెళ్లి మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు తో పాటు సీనియర్ నాయకులు విజయ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడుదొడ్ల రవి మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ మంగ్యా నాయక్ మైనార్టీ జిల్లా నాయకుడు దస్తగిరి మాజీ, ఎంపీటీసీ మంగ్యా నాయక్ ,ఉత్తనూర్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, పబ్బ సంజీవ్ వెంకట్రావు ,రమేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాలకు బీజేపీ నేత డాక్టర్ రఘు పరామర్శ

**మెట్ పల్లి, జనవరి 7(జనంసాక్షి)**
బిజేపీ రాష్ట్ర నాయకులు, నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు బుధవారం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మెట్ పల్లి బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు బొడ్ల రమేష్ తండ్రి బొడ్ల చిన్న గంగారాం ఇటీవల మృతి చెందగా బీజేపీ రాష్ట్ర నాయకులు, నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెట్ పల్లి పట్టణంలోని వారి నివాసంలో ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరై స్వర్గీయ బొడ్ల చిన్న గంగారాం చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అదేవిధంగా మెట్ పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురిగి శ్రీనివాస్ ఇటీవల మాతృవియోగం చెందగా వారి కుటుంబ సభ్యులను సైతం బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతల శ్రీకర్ గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ తుకారాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ట్రాపిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7 (జనం సాక్షి)**
బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై మరియు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది మరియు రోడ్డు భద్రత నియమాలు పాటించే విధంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా హెల్త్ కార్డుల పంపిణీ

**గంభీరావుపేట జనవరి 7 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఆటో డ్రైవర్లకు కేటీఆర్ ఆత్మీయ భరోసాగా 146 ప్రమాద భీమా హెల్త్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమం ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు కేటీఆర్ ఆత్మీయ భరోసా కల్పించి ప్రమాద బీమా, చల్మెడ హెల్త్ కార్డులను పంపిణి చేయడం జరిగిందని తెలిపారు రానున్న రోజులలో ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాలీ ఆటో కార్మికులకు ప్రమాద భీమా హెల్త్ కార్డు అందించాలని ఆలోచనలో కేటీఆర్ ఉన్నట్లు తెలిపారు బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్లకు అండగా ఉంటుందని అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లిపోయాయని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య జిల్లా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్ బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు మెంగళ శ్రీనివాస్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు అల్లే శ్రీనివాస్ సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నాగపురి బాలరాజ్ గౌడ్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు స్థానిక ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ భూపతి సురేందర్ ఆటో యూనియన్ మండల అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ తో పాటు వివిధ గ్రామాలలోని సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు



## నూతన తహాశీల్దారు గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ కుమార్

**పిట్లం జనవరి 07 (జనంసాక్షి)**
పిట్లం మండల తహశీల్దార్ గా మహేందర్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి ఆయన బదిలీపై పిట్లం కి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన రాజా నరేందర్ గౌడ్ బాన్సువాడ కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యాలయంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహశీల్దార్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శీతల్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంగన్‌వాడీల్లో అక్షరాభ్యాసం..

**ముత్తారం జనవరి 07(జనంసాక్షి)**
ముత్తారం మండలం ఓడేడ్, ముత్తారం, హరిపురం, మైదంబండ గ్రామం లోని అంగన్‌వాడీ పాఠశాలల్లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓడేడ్ సర్పంచ్ పోతిపెద్ది కవిత, ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, హరిపురం సర్పంచ్ మెంగని సమత గ్రామాల నూతన సర్పంచ్ల చేతుల మీదిగా చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్స్ అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పిల్లలకు ఆటాపాటలతో అర్థమయ్యేలా బోధించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాలను సకాలంలో పిల్లలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రేస్ ప్రభుత్వంలోనే ముత్తారం అభివృద్ధి ప్రయాణం

## అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత పుట్ట మధుకు లేదు : మాజీ జెడ్పీటిసి చొప్పరి సదానందం..

**ముత్తారం జనవరి 07(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో ముత్తారం మండలం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మంగళవారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ముత్తారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాట్లాడడం సరికాదని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు మండలంలోని రోడ్లన్నీ ఎంతటి అధ్వాన్న పరిస్థితికి వచ్చాయో ప్రజలందరికీ తెలుసునని,ఆ రోడ్ల దుస్థితికి గల కారణం ఇంకా ప్రజలెవరూ మరువలేదని అన్నారు.అప్పుడు రోడ్లన్నీ విధ్వంసం చేసి కనీస అభివృద్ధిని విస్మరించి ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేకపోతున్న మధుకర్ అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామం నుండి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్న సొంత గ్రామం ఓడేడు వరకు 30 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మించాము ఇంకా అభివృద్ధి పనులు నడుస్తున్నాయి అన్ని అన్నారు.గత మీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోగంగాపురి నుండి ఓడేడు వరకు ఉన్న రహదారి ఇసుక లారీలతో గుంతలమయం చేసి నాశనం చేసిన రహదారిని మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నేడు 60 కోట్ల రూపాయలతో నిధులు వెచ్చించి రోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నవి మీకు కనబడడం లేదా?మచ్చుపేట గ్రామం నుండి బగుళ్ల దేవస్థానం వరకు రెండు కోట్ల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మించాము అది మీ కళ్ళకు కనబడడం లేదా అని అన్నారు దర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో కోటి రూపాయలకు పైగా వెచ్చించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేస్తున్నాం. కనబడడం లేదా మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో 60 లక్షలకు పైగా డబ్బులు వెచ్చించి అభివృద్ధి పనులను చేస్తున్నాం.అవి మీ కళ్ళకు కనబడడం లేదాపోతారం,దర్యాపూర్,శాత్రాజ్ పల్లి గ్రామాలలో నూతనంగా మంజూరైన అయిన సబ్ స్టేషన్లు మీకు కనబడడం లేదా అని ఎద్దేవా చేశారు.12 కోట్లకు పైగా మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సిసి రోడ్లు మరియు పాఠశాలల ఆధునీకరణకు వెచ్చించిన డబ్బులు కనబడడం లేదా?పోతారం నుండి హరిపురం వరకు రెండు కోట్లతో చెరువు కట్టమీద మినీ ట్యాంక్ బండ్ కొరకు మంజూరు అయిన నిధులు కనబడడం లేదా? మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మీకు కనబడడం లేదా? అని అన్నారు.ఇప్పటికైనా సరే గత పదేళ్లలో మీ ప్రభుత్వ హయాంలో ముత్తారం మండలానికి అభివృద్ధి కొరకు మీరెన్ని కోట్లు వెచ్చించారో?ఈ రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో ముత్తారం మండలానికి మా మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో అభివృద్ధి కొరకు మేమెన్ని కోట్లు వెచ్చించామో బహిరంగ చర్చ కైనా సరే సిద్ధమని సవాల్ విసిరారు.నేడు మంథని మండలంలోని సూరయ్యపల్లి నుండి ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామపంచాయతీ శుక్రవారంపల్లి వరకు 29 కోట్ల 15 లక్షలతో డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసిన శ్రీధర్ బాబు మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి ముత్తారం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కళ్ళు తెరిచి చూడాలని పుట్టమధుకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో




కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య కమాన్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్నేని బుచ్చం రావు, ముత్తారం మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజీద్ పాష,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాధనీ శ్రీనివాస్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవేన సంపత్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్,ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీడమండలంలోని పలు గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# తక్కల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో మాదిరి ఎన్నికల నిర్వహణ

**కథలాపూర్, జనవరి 7 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని తక్కలపల్లి ఉన్నత పాఠశాలలో మాదిరి ఎన్నికల నిర్వహణ విద్యార్థులను అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్యం లో ఓటు కీలకమైనటువంటి పాత్ర వహిస్తుందని ఆ ఓటు ఎన్నికల విధానం ఏ విధంగా జరుగుతుంది. అనే అంశాలు విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడంలో భాగంగా మాదిరి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అని ప్రధానోపాధ్యాయులు జక్కులలక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎండి ఖాలిద్ పాష మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఎన్నికలలో పాల్గొనడం ద్వారా రాజకీయ అవగాహన కలిగి సమాజంలో ప్రజలకు సేవ చేసే విధానం రాజకీయ పార్టీల ద్వారా పదవుల ద్వారా ఏ విధంగా అవకాశం ఉంటుందో తెలుసుకోవడం కోసం ఈ ఎన్నికలు విద్యార్థిలతో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో స్కూల్ పాఠశాల లీడర్ గా తాళ్లపల్లి మహేందర్ 9వ తరగతి గెలుపొందారు. అదేవిధంగా పాఠశాల ఉప నాయకుడిగా తొమ్మిదవ తరగతికి చెందిన కల్లెడ నిఖిల్ గెలుపొందారు గెలిచిన వారికి బహు మతులు ప్రధానం చేసి వారితో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. విద్యార్థులే అధికారులుగా ఉండి ఎన్నికల నిర్వహణ చేయడం జరిగింది విద్యార్థులే ఓటు వేసి వారికి ఓటు విధానం ఎలా ఉంటుందో తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జక్కుల లక్ష్మీ నరసయ్య ఉపాధ్యాయులు రాజశేఖర్, గంగాధర్ శ్రీహరి, ఖాలిద్ పాషా, హరినాథ్ ,చంద్రమౌళి, సత్యనారాయణ ప్రశాంత్, రాజేష్, రఫీద విద్యార్థులందరూ పాల్గొన్నారు.



## గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**కథలాపూర్, జనవరి 7,(జనంసాక్షి)**
కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన వేముల చొక్కాయ్య గల్ఫ్ లో ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి మృత దేహనికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట ఏనుగు మనోహర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగం భూమయ్య సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, భూమ రెడ్డి, కేసరి సాయన్న, వంగ రవీందర్, సంతోష్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ తదితరులు ఉన్నారు.

## అధిక ధరలకు ఫెర్టిలైజర్స్ అమ్మకం
## వ్యవసాయ అధికారికి ఫిర్యాదు గాంతుల మహేష్

**ముస్తాబాద్ జనవరి 7 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల పరిధిలో ఉన్నటువంటి ఫర్టిలైజర్స్ యజమాన్యాలు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్నటువంటి ఫర్టిలైజర్ షాప్ నిర్వాకులు అధిక ధరలకు ఫర్టిలైజర్స్ అమ్మడం జరుగుతుంది. వీటి పైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా యూరియా కావాలంటే ఇతర ఫర్టిలైజర్స్ తీసుకుంటేనే యూరియా ఇస్తామని రైతులను ఇబ్బంది గురి చేస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలి అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు అమ్ముతున్న ఫర్టిలైజర్ షాప్స్ పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.







## ఎస్పిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

**ముస్తాబాద్ జనవరి 7( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బాలుర బాలికల హెల్త్ చెకప్ లో భాగంగా ఉచిత వైద్య శిబిరం లో కంటి పరీక్షలు, హెల్త్ చెకప్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ని , సిఐ ని ఎస్ఐ ని డాక్టర్ చంద్రశేఖర్ రావు గారికి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, మాజీ ఎంపిటిసిలు గజ్జల రాజు గుండెల శ్రీనివాసు మాజీ కోఆప్షన్ సభ్యులు సాధువు పప్పు, వార్డు సభ్యులు రంజాన్ నరేష్, మిరుదొడ్డి భాను, అరుట్ల మహేష్, శీల ప్రశాంతు, ఉచిడి బాల్రెడ్డి, భాను కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాగంగా స్టాల్స్ ఏర్పాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7 (జనంసాక్షి)**
బుధవారం నాడు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం లో భాగంగా స్టాల్ ని ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల బేటి బచావో బేటి పడావో పథకానికి సంబంధించి వివరాలు మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులు మరియు ఉపాధి కార్యక్రమాలు మొదలగు వాటి గురించి వివరించారు సఖి కి సంబంధించిన సేవలు చైల్డ్ హెల్ప్ లైన్ కి సంబంధించిన సేవలను గురించి వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు మరియు పర్యాటకులకు వివరించడం జరుగుతుంది.ఈ స్టాల్ ని రాష్ట్ర మహిళా కమిషన్ నెంబర్ అయినా సుధామ లక్ష్మీ సందర్శించి జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు నిర్వహిస్తున్న పనులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికార కేంద్రం సిబ్బంది సఖి కేంద్రం సిబ్బంది బాలరక్ష భవన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## వైద్య ఖర్చులకు 50,000 ఆర్థిక సహాయం అందజేత

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన కొంతం చందు అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆసుపత్రి ఖర్చులకు నీట్ ఎంబీబీఎస్ పేరెంట్స్ 2026 గ్రూప్ తరపున రూ. 50,001 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహకారానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ కొంతం చందు తల్లి కొంతం వనిత కృతజ్ఞతలు తెలిపారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ

**మల్లాపూర్, జనవరి 07 (జనంసాక్షి)**
మండలంలోని సాతారం,గుండంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్లు నారాయణ గౌడ్, డప్పుల పద్మ నరసయ్య లు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలతో ఆపివేసిన చీరల పంపిణీ మిగిలిన మహిళలకు బుధవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లు నారాయణరెడ్డి, వినోద్ , మహిళా సంఘాల పెద్దమనుషులు, మహిళలు ఉప సర్పంచ్లు భేటీ జగన్ రెడ్డి, గంగాధర్ వార్డ్ సభ్యులు మాజీ సర్పంచ్ దేవయ్య, అంజయ్య, రవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బోయినపల్లి మార్కెట్ యార్డుకు 14 లక్షల నిధులు విడుదల

**బోయిన్ పల్లి జనవరి 07 (జనం సాక్షి)**
బోయినపల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధి, మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ.14 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో ఈ నిధులు సాధ్యమయ్యాయని మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ తెలిపారు.మార్కెట్ యార్డులో కూలిపోయిన ప్రహరీ గోడ పునర్నిర్మాణం, కార్యాలయ భవనానికి అవసరమైన మరమ్మత్తు పనుల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు ఆయన వెల్లడించారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రభుత్వం సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు చైర్మన్ ఎల్లేష్ యాదవ్‌తో పాటు వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.



## మెట్ పల్లి మండల పాఠశాల, కళాశాల ని సందర్శించిన ఎమ్మెల్యే డా సంజయ్ కూమర్

**మెట్ పల్లి, జనవరి 7(జనంసాక్షి)**
మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్, రాజేశ్వర్ రావుపేట గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలని మేట్ పల్లి పట్టణంలోని నరేంద్ర జూనియర్ కళాశాలను సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రెండు మూడు నెలల్లో పరీక్షలు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి, పూర్తిగా చదువుపై దృష్టి సారించాలని సూచించారు.దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశమేనని, చైనా, అమెరికా వంటి దేశాలు విద్యా?సాంకేతిక రంగాల్లో వేగంగా ముందుకు దూసుకుపోతున్నాయాన్నారు.అలాంటి దేశాలతో పోటీ పడాలంటే మన విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవి దేశ అభివృద్ధికి పాటు పడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులలో కులం, మతం అనే తేడాలు లేకుండా అందరూ సమానంగా భావించి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవడమే నిజమైన విజయం అని తెలిపారు. ఇటీవల గ్రామాల్లో జరిగిన ఎన్నికలు కులం ఆధారంగా ఓటింగ్ జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇకపై అలా కాకుండా భవిష్యత్ లో మంచి వ్యక్తిత్వం, సేవాభావం ఉన్నవారిని చూసి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.నేటి విద్యార్థులు నిజంగా స్వర్ణయుగంలో ఉన్నారని, తమ చదువుకునే రోజుల్లో కరెంట్ వంటి మౌలిక వసతులు కూడా లేవని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, మంచి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు హితవు పలికారు.రానున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపే ఉద్దేశంతో ఈ రోజు ప్రత్యేకంగా కళాశాలను పాఠశాలలను సందర్శించడం జరిగిందని వారు తెలిపారు.





## 60 దుప్పట్లు చిల్డ్రన్ హోమ్ పిల్లలకు పంపిణీ

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జనవరి 07(జనంసాక్షి) :**
60 దుప్పట్లు చిల్డ్రన్ హోమ్ పిల్లలకు పంపిణీ చేసేందుకు సెర్ఫ్ ఉద్యోగులు అందించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను చాంబర్ లో సెర్ఫ్ ఉద్యోగుల సంక్షమ సంఘం ప్రతినిధులు కలిసి దుప్పట్లు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలోని చిల్డ్రన్ హోమ్ లో ఉన్న 60 మంది అనాధ పిల్లలకు గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సెల్ఫ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు దుప్పట్లో కొనుగోలు చేసి అందించడం చాలా అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సెల్ఫ్ ఐపి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం రమేష్, హరిబాబు, కృష్ణ , సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతుని పేటలో మెడికవర్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి,జనవరి 07(జనంసాక్షి) :
కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో ఉచిత వైద్యఅబశ్రీశ్రీ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 150 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వేణుగోపాల్ వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, కీళ్ల నొప్పులకు సంబంధించిన పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ హనుమంతుని పేట గ్రామ ప్రఅబశ్రీశ్రీజఅబశ్రీశ్రీలఅబశ్రీశ్రీకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ మాడగోని శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ మేకల కుమార్, కార్యదర్శి అశోక్, వాడు మెంబర్లు మరియు మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, రమేష్ తదితులు పాల్గొన్నారు.






## పెంచికలపేట గ్రామంలో గ్రామసభ

**పెద్దపల్లి,జనవరి 07(జనంసాక్షి) :**
కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అధ్యక్షణలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి సరఫరా వీధిదీపాలపై సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ సిబ్బంది కొరత ఉన్నందున నూతనంగా గ్రామపంచాయతీ సిబ్బందిని నియమించుకోవాలని సర్పంచ్ అధ్యక్షతనలో గ్రామస్తులందరూ తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. నూతన గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులుగా పనిచేసేందుకు పెంచికలపేట గ్రామ ప్రజలు కానీ ఇతర గ్రామానికి చెందిన వారైనా గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పల్లె మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, వార్డు సభ్యులు , పంచాయతీ సెక్రటరీ ప్రవళిక ,కారోబార్ శంకరయ్య, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా సదస్సు

**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**

**- పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి.అనిల్ కుమార్**



**పెద్దపల్లి,జనవరి 07(జనంసాక్షి) :**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి ఐటిఐ కాలేజ్ లో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ బి కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని, వాటిని కట్టుబాటుగా పాటిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనాల్లో సీటె బెల్ట్ వినియోగించాలి. వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రాణాపాయాలు, అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డుపై ఉన్న సూచిక బోర్డుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డును దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాదచారుల భద్రత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. "రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు ఓ పాటించడం, మీమీ కుటుంబ సభ్యులను పాటించేలా చేయడం జీవితంలో అమలు చేయాలని, తమ కుటుంబ సభ్యులు మరియు మిత్రులకు కూడా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, ఏ ఎం వి ఐ మధు, ట్రాఫిక్ ఎస్ ఐ సహదేవ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు! రైతులు యాప్లో బుకింగ్ చేసుకోవాలి..!

### సీఈవో బూర్గు సంతోష్..!

**సుల్తానాబాద్,జనవరి 07(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో యూరియా కొరత లేదని రైతులందరూ యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని పొందాలన్నారు. సుల్తానాబాద్ సొసైటీలో 450 యూరియా బస్తాల స్టాక్ ఉన్నట్లు సీఈవో సంతోష్ తెలిపారు. సుల్తానాబాద్ సహకార సంఘ పరిధిలోని రైతులందరూ ఇట్టి అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లో ఇంటర్ డిస్ట్రిక్ట్ చదరంగం పోటీలు

**పెద్దపల్లి,జనవరి 07(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని ఈనెల తేది 11- 01-2026 ఆదివారం రోజున పెద్దపెల్లి జిల్లా చదరంగ సమాఖ్య మరియు బొబ్బిలి శ్యామ్ పటేల్, బొబ్బిలి శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో వారి తండ్రి క్రీ.శే.బొబ్బిలి రాజేంద్రప్రసాద్ స్మారక ఇంటర్ డిస్ట్రిక్ట్ చదరంగ పోటీలు నిర్వహించనున్నట్టు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్ తెలిపారు.. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు గాయత్రీ విద్యానికేతన్, అమర్ నగర్, పెద్దపల్లి లో తమ పేర్లను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరనైనది. ఈ పోటీలలో విజేతలకు 8 నగదు బహుమతులు మొదటి బహుమతి రూ. 1500/- నుండి ఎనిమిదవ బహుమతి రూ. 200/- వరకు మరియు ఖ-9,ఖ-11,ఖ-15 క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. క్రీడాకారులు చెస్ బోర్డులు పావులు వెంట తెచ్చుకోవాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కలదు.. ఇతర వివరాలకు జీ శ్రీనివాస్ సెల్ :9515342207, .దేవేందర్ గౌడ్ సెల్ :9989198432 మరియు సూరజ్ సింగ్ సెల్ :8096659481 ను సంప్రదించగలరు.



## పల్లవి పాఠశాల లో ఘనంగా రంగోలి పోటీలు

**పెద్దపల్లి,జనవరి 07(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి పాఠశాలలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రుల కోసం రంగోలి పోటీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.ఈ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ఎంపిక చేశారు.ప్రథమ బహుమతి ఉ ఆర్. రాజిత �d రావలి (హృతిక ఉ జి 1బి) ద్వితీయ బహుమతి ఉ జె. రుతుజ (శివ రిధాన్ ఉ జి 2) తృతీయ బహుమతి ఉ ఎం. శ్రావంతి (అభినవ్ ఉ జి 5ఎ) విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ శోభా రాణి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు తల్లిదండ్రులుఉపాఠశాల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని, పిల్లల్లో సాంస్కృతిక విలువలు పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న బొలెరో వాహనం పట్టివేత

### - 200 ఇసుక బస్తాలు స్వాధీనం

సుల్తానాబాద్,జనవరి 07(జనంసాక్షి) :
బుధవారం, తెల్లవారు జామున సమయంలో ఎస్సై చంద్రకుమార్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కదంబపూర్ మానేరు నుంచి మెట్ పల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి మహేంద్ర బొలెరో వాహనాన్ని సుల్తానాబాద్ పట్టణంలో పట్టుకున్నారు. వాహన యజమాని సయ్యద్ వలి మస్తాన్ కదంబపూర్ అతని సహాయకుడు షేక్ హైదర్ లపై కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై చంద్ర ప్రకాష్ తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి అక్రమ ఇసుక రవాణా చేసిన కేసులు తప్పవని ఎస్ఐ చంద్రకుమార్ హెచ్చరించారు.



జనంసాక్షి

# పిఆర్టియుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ




**వేములవాడ రూరల్, జనవరి 7 (జనంసాక్షి):** ఉపాధ్యాయ సంఘం పిఆర్టియుటిఎస్ వేములవాడ అర్బన్ మండల క్యాలెండర్ ను బుధవారం జెడ్పిహెచ్ఎస్ అనుపురం పాఠశాలలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్స్ మాన్వాడ శంకర్, చిప్ప యాదగిరిలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో సంవత్సరాలుగా అనేక జీవోలు తెచ్చి, సౌకర్యాలు ఇప్పించి ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సంఘం ఇదేనన్నారు. పెండింగ్ లో ఉన్న డి ఏ లు, పిఆర్సీలు ఇప్పించుటకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనుపురం, రుద్రవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు విట్టల్, మాధవి లత, వేములవాడ అర్బన్, రూరల్ అధ్యక్షులు లావు కిరణ్, కోటోజు రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి రాంబాబు, ఉపాధ్యాయులు రేగుల ఉమా మహేష్, రాజయ్య, కవిత, దేవేందర్, రవీందర్, రజిత, కళా పల్లవి తదితరులు పాల్గొన్నారు.



## ఆస్థుల పరిరక్షణే ధ్యేయంగా

# పని చేయాలి

### కార్పోరేట్ చీఫ్ సెక్యూరిటీ అధికారి బాలరాజు

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 07 (జనంసాక్షి) :** సింగరేణి ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలని కార్పోరేట్ చీఫ్ సెక్యూరిటీ అధికారి బాలరాజు సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. బుధవారం ఆర్జీ-2 ఇంచార్జీ జీఎం మాలోత్ రాముడుతో కలిసి రామగుండం ఏరియాకు సంబంధించిన ఆర్జీ-1, 2, 3 డివిజన్లకు చెందిన భద్రతా విభాగపు సిబ్బందితో సమావేశంలో మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బంది సరియైన డ్రెస్ కోడ్తో సమయపాలన, క్రమశిక్షణ పాటిస్తూ, అప్రమత్తతో వ్యవహరిస్తు, సంస్థ అస్తులను పరిరక్షించాలన్నారు, విధులు నిర్వహించేటప్పుడు రిలీవర్ ఇచ్చిన చార్జీని సరిగా ఉందా లేదా చూసుకోవాలన్నారు, దొంగలు కొత్త ఎత్తుగడలతో చోరీలకు ప్రయత్నిస్తుంటారని వాటిని సమయస్ఫూర్తితో ఎత్తులకుపై ఎత్తులతో చోరీలు జరుగకుండా చూడాలన్నారు. దొంగలు వచ్చినట్లైతే వెంటనే పెట్రోలింగ్ పార్టీకి, షిఫ్ట్ ఇంచార్జికి వెంటనే సమాచారమందించాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తగు సూచనలు చేశారు. అనంతరం ఒసిపి-3 ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ను సందర్శించి క్వారీలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకొని వాటికి వాడుతున్న మెటీరియల్ను, కేబుళ్ళ భద్రతా ఏర్పాట్లను తెలుసుకొన్నారు. ఈ సమావేశంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్స్ షరీఫ్ మహ్మద్, వీరారెడ్డి, శఖరోద్దీన్, సీనియర్ ఇన్ స్పెక్టర్ పోగుల స్వామి, జూనియర్ ఇన్స్పెక్టర్లు వి. రాజయ్య, అక్బర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో స్వచ్ఛందగా చేరికలు

### సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకే మహేందర్రెడ్డి



**ఎల్లారెడ్డిపేట, జనవరి 07, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో, రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్, బిజేపి పార్టీల నుండి స్వచ్ఛందగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ను ప్రజలు ఆధారించడం జరిగిందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకే మహేందర్రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం కెకే మహేందర్రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్, బిజేపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని 10 గ్రామాల్లో సర్పంచ్లుగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలువడం జరిగిందన్నారు. గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నుండి గుర్రాల రాజిరెడ్డి పోటీచేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయినప్పటికి బిఆర్ఎస్ పార్టీ తగిన గుర్తింపు ఇవ్వడంలేదని కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన బిజేపి నాయకుడు వంగ శ్రీకాంత్రెడ్డి ఆ పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్లో చేరారు. అదేవిధంగా రాజన్నపేట, తిమ్మాపూర్, అక్కపల్లి గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కూడా కాంగ్రెస్లో చేరారు. ఈ సందర్భంగా కెకే మహేందర్రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. తమపై నమ్మకం పెట్టుకొని పార్టీలో చేరుతున్న అందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తానని కెకే మహేందర్రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సాబేర బేగం, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, బుగ్గ కృష్ణమూర్తి, మేడిపల్లి దేవానందం, తేజ శ్రీనివాస్, బందారి బాల్రెడ్డి, మేండే శ్రీనివాస్యాదవ్, తిరుపతిరెడ్డి, సుధాకర్రెడ్డి, మాదాసు బాబు, నాగరాజు, నర్సయ్యలు పాల్గొన్నారు.



# తెలంగాణ జాగృతిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ఎల్లారెడ్డిపేట, జనవరి 07, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపిపి కదిరే భాస్కర్గౌడ్తో పాటు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పొందుర్తి ఉమేష్ బుధవారం రాజన్నసిరిసిల్ల జిల్లా సీనియర్ నాయకులు జాగృతి జనంబాట ఇంచార్జీ వర్ద సతీష్ కుమార్ ద్వారా జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భాస్కర్గౌడ్, ఉమేష్లు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పుట్టినప్పటి నుండి ఆ పార్టీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిషలు కృషి చేయడం జరిగిందన్నారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఎన్నో కేసులలో సతమతమైన కూడా రాష్ట్ర సాధన కోసం ఉద్యమించడం జరిగిందన్నారు.అలాంటి నాయకులందరిని కొంతమంది పెద్ద నాయకులు గుర్తించడం లేదని వారివల్లనే తమకు చాల అన్యాయం జరిగిందన్నారు. మలాంటి నాయకులు ఇంకా చాల మంది బిఆర్ఎస్ పార్టీని వదిలే ఆలోచనలో సిద్దంగా ఉన్నారన్నారు. తొందరలో బిఆర్ఎస్ పార్టీకి నాయకులు కరవుఅవుతారని తెలిపారు.

# పరీక్షలలో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలి

◆ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ◆ హీటర్ అందించిన కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినులులి

◆ రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,జనవరి 07(జనంసాక్షి) :** రానున్న 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెరుగుతున్న చలి తీవ్రత నేపథ్యంలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా అందించిన 5 వేల లీటర్ల సామర్థ్యం గల హీట్ పంప్ సరిగ్గా పని చేస్తుందా, పిల్లలకు ఉపయోగపడుతుందా అనే వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అర్ధ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎల్లా చదువుతున్నారు, పిల్లలకు స్టడీ అవర్స్ సరిగా జరుగుతున్నాయా వంటి వివరాలను ఆరా తీశారు. 10వ తరగతి , ఇంటర్ విద్యార్థినులు బాగా చదువుకోవాలని, ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు.పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంచి నాణ్యమైన ఆహారం అందించాలని, గురుకులం లోని వంటశాల ను పరిశీలించిన కలెక్టర్ కూరగాయలు పండ్లు, పాలు , సన్న బియ్యం ఇతర పదార్థాలు సరిగ్గా సరఫరా అవుతున్నాయా వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు తాజా కూరగాయలు మాత్రమే ఆహారంలో వినియోగించాలని, స్టోర్ చేసిన ఆహారం పిల్లలకు అందించ వద్దని ఎప్పటికప్పుడు వేడివేడిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలకు 5000 లీటర్ల హీటర్ అందించినందుకు విద్యార్థులు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మాజీ ఎంపీ దివంగత వెంకటస్వామి (కాకా )విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వండి

**- మున్సిపల్ శాఖ అధికారులకు వివిధ కుల సంఘ నాయకుల విన్నపం**



**పెద్దపల్లి,జనవరి 07(జనంసాక్షి) :**
మాజీ కేంద్రమంత్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి విగ్రహాన్ని పెద్దపల్లిలోని సుభాష్ నగర్ వద్ద ఏర్పాటు చేయడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ మహనీయుల ఆశయ సాధన సంఘం నాయకులు వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.అదే స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన కాకా వెంకటస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.7 సార్లు ఎంపీగా, 3 సార్లు ఎమ్మెల్యేగా,3 సార్లు కేంద్ర మంత్రిగా కాకా వెంకటస్వామి బడుగు,బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.ఈ మహనీయుని విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేసి,కాకా ఆశయాలను సజీవంగా ఉంచాల్సిన అవసరం ఉందని వారు ఉద్ఘాటించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరు కైలాసం,గౌడ సంఘం అధ్యక్షులు బాలసాని సతీష్ గౌడ్, బోడగుంట సంతోష్,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు ఆరేపల్లి రాహుల్, మున్నూరు కాపు సంఘం నాయకులు పైడ తిరుపతి,ఓదెల మండలం మాజీ వార్డు సభ్యులు అల్లం సతీష్,మాల సంఘం జిల్లా అధ్యక్షులు పాతకుల మహేష్,రెడ్డి సంఘం నాయకులు పత్తి లక్ష్మరెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళా సంఘాల రుణాల రీకవరి పై ప్రత్యేక దృష్టి సారించాలి

**◆ అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించవద్దు ◆ సెర్ఫ్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,జనవరి 07(జనంసాక్షి) :**
మహిళా సంఘాల రుణాల రీకవరి పై ప్రత్యేక దృష్టి సారించి , ఫిబ్రవరి 15 నాటికి పెండింగ్ రుణాల రీకవరి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ఫ్ కార్యకలాపాల పై సంబంధిత అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ లక్ష్యంలో 90 శాతం పూర్తి చేశామని తెలిపారు. ధర్మారం, ఎలిగేడు ,ముత్తారం , శ్రీరాంపూర్ లో రుణాల పంపిణీ తక్కువగా ఉందని, ఆ మండలాల్లో రుణాల పంపిణీ పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలోని చాలా మండలాల్లో ఆర్థికంగా రుణ లక్ష్యలను పూర్తి చేసినప్పటికీ, స్వశక్తి మహిళా సంఘాల సంఖ్యలో చేరుకోలేదని, నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం స్వశక్తి మహిళా సంఘాల సంఖ్య తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల్లో అవసరమైన చోట నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి రుణ లక్ష్యలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.మహిళా సంఘాల రుణాల రికవరి ఎక్కడా డిఫాల్ట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళా సంఘాల సోమ్ము ఎక్కడా దుర్వినియోగం చేయవద్దని అన్నారు. జనవరి చివరి నాటికి ఎన్.పి.ఏ మన జిల్లాలో అతి తక్కువ ఉండాలని, 100% రికవరీ వైపు దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రుణాల చెల్లింపులో నిర్లక్ష్యం, అలసత్వం వహించే మహిళా సంఘాల పట్ల రెవెన్యూ రికవరి యాక్ట్ అమలు చేయాలని, అవసరమైతే వారికి సంబంధించిన ఆస్తులు, భూముల వేలం ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి 1100 పైగా లబ్ధిదారులకు మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించినా చాలా మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించడం లేదని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో అధికారులు రుణం పంపిణీ చేసిన లబ్ధిదారులను ఫాలో అప్ చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని లేని పక్షంలో సంబంధిత లక్ష రూపాయల రుణ రికవరీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేస్తామని, అప్పుడు ఆ రుణాలు ఎన్.పి.ఏ అయ్యే అవకాశం ఉంటుందని, అలా జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ సూచించారు.మహిళా సంఘాల గ్రేడింగ్ సరిగ్గా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి గన్ని బ్యాగుల రికన్సెలేషన్ పూర్తి చేయాలని, మహిళా సంఘాలకు 100% కమీషన్ పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ధాన్యం కేంద్రాల నిర్వాహకులు కొంతమంది అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించినట్లు గుర్తించామని, రాబోయే సీజన్ నుంచి ఇటువంటి సంఘటనలు పునరావృతం కావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆర్థిక లావాదేవీల సంబంధించి అన్ని వివరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు రికార్డ్ అప్డేట్ చేయాలని అన్నారు.విఓఏ భవనాల నిర్మాణానికి గ్రామ పంచాయతీ తీర్మానంతో ప్రతిపాదనలు జనవరి 26 నాటికి పంపాలని అన్నారు.వీ-హబ్ ను వచ్చే వారం ప్రారంభించే అవకాశం ఉందని, ఆసక్తి గల మహిళలకు అవసరమైన శిక్షణ అందించేందుకు రిజిస్టర్ చేయాలని, వీరు రెగ్యులర్ గా శిక్షణ తీసుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్థానికి నా మద్దతు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత




**పెద్దపల్లి, జనవరి 07 (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు భవనంలో బుధవారం మధ్యవర్తిత్యానికి న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం మిడియేటర్ అనే అంశంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు సీనియర్ జూనియర్ న్యాయా ధికారులు న్యాయవాదులు కక్షదారులు సమక్షంలో మధ్య వర్తిత్వం అనే అంశంపైసమీక్ష నిర్వహించారు. ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ..న్యాయ వ్యవస్థలో కేసుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. దీనివల్ల కోర్టులపై భారం అధికమవుతూ, న్యాయం పొందేందుకు ప్రజలు ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కార మార్గంగా మధ్యవర్తిత్యం (మెడిటేషన్) ప్రాధాన్యం సంతరించుకుంది.మధ్యవర్తిత్యం అనేది వివాదంలో ఉన్న పక్షల మధ్య ఒక తటస్థ వ్యక్తి సహాయంతో స్నేహపూర్వకంగా పరిష్కారం కనుగొనే విధానం. ఇందులో కోర్టు తీర్పు విధించదు; పక్షల అంగీకారంతో పరిష్కారం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, కే స్వప్న రాణి అదరపు జిల్లా న్యాయమూర్తి వి భవాని సీనియర్ సివిల్ జడ్జి యెన్ మంజుల జూనియర్ సివిల్ జడ్జి న్యాయవాదులు కక్షదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ యజమానులు విధిగా నిబంధనలు తప్పకుండా పాటించాలి

**◆రోడ్లపై కేజీ వీళ్లు తిప్పితే బండ్లు తుప్పు పట్టు డే!**

**◆ సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు. ట్రాక్టర్ కు సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలి**

**◆ ట్రాక్టర్ యజమానులతో సమావేశం లో మాట్లాడిన పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ**



సుల్తానాబాద్, జనవరి 07(జనంసాక్షి) :
మండలంలోని మానేరు పరివాహక ప్రాంత ఇసుక ట్రాక్టర్ యజమానులు వ్యవసాయ ఆధారిత ట్రాక్టర్ నిర్వహకులు విధిగా ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ హెచ్చరించారు. బుధవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చంద్రకుమార్ మండలంలోని ట్రాక్టర్ యజమానులతో పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎసిపి గజ్జి కృష్ణ, మాట్లాడుతూ, మండలంలోని దాదాపు 1000 వరకు ఉన్న ట్రాక్టర్ ల యజమానులు, 7 గ్రామాల మానేరు పర్వాక ప్రాంత ఇసుక ట్రాక్టర్ రవాణా దారులు వ్యవసాయ ఆధారిత ట్రాక్టర్ యజమానులు విధిగా నిబంధనలను పాటించి తమ తమ జీవనోపాధి,కొనసాగించాలని సూచించారు. స్థానిక అవసరాల నిమిత్తం పెద్దపల్లి నియోజకవర్గం లో కల్పించిన వెసలు బాటును నియోజకవర్గ స్థాయిలోనే ట్రాక్టర్ యజమానులు వినియోగించుకోవాలని ఎట్టి పరిస్థితిలో ఇసుకను అక్రమ రవాణా చేయవద్దని, అధిక రేట్లకు విక్రయించవద్దని సూచించారు. వాగులో జెసిబిలు లాంటివి ఏర్పాటు చేసి లోడ్ చేయవద్దని అక్రమంగా నిలువ చేసి హైదరాబాదు లాంటి మహానగరాలకు తరలిస్తే ఉపేక్షంచేది లేదని పేర్కొన్నారు. కొందరు కుటీర పరిశ్రమగా ఇసుక దందా కొనసాగిస్తున్నారని అలాంటివి నిర్వహించవద్దని సూచించారు. ఉదయం 8 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు నిబంధనల మేరకే ఇసుకను తరలించాలని పెద్దపల్లి నియోజకవర్గంలో మాత్రమే విక్రయించాలని కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్టుపల్లి తరలిస్తున్నారని లాంటి ప్రాంతాలకు తరలిస్తే వాహనాలను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తామని అనంతరం వాహనాలు తుప్పు పట్టి పోయే పరిస్థితి నెలకొంటుందని ఎవరిని ఉపేక్షంచేది లేదని పేర్కొన్నారు.మరో 15 రోజులలో శాటిలైట్ ద్వారా పెద్దపల్లి పరిధిలోని ప్రతి అంశాన్ని క్షణ్ణంగా పరిశీలిస్తామని ఏ వ్యక్తి వాహనాలు ఎటు ప్రయాణిస్తున్నాయో స్పష్టంగా తెలుస్తుందని నియోజకవర్గ స్థాయిలో పెద్దపల్లిలో సమావేశం ఏర్పాటు చేసి అందరికీ వివరిస్తామన్నారు. ఇందిరమ్మ గృహాలకు ప్రభుత్వ అవసరాలకు మాత్రమే ఇసుకను తరలించి తాము జీవనోపాధి పొందుతూ మరో నలుగురికి ఉపాధి కల్పించాలని సూచించారు. గ్రామాలలో ప్రజల సౌకర్యార్థం కల్పించిన రోడ్ల పై కేజీ వీల్స్ తిప్పుతూ రోడ్లను విచ్చిన్నం చేస్తున్నారని అలా కేజీ విల్ తిప్పిన ఏ ట్రాక్టర్ ను ఉపేక్షంచమని ఇకముందు ఎవరు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడవద్దని పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత ట్రాక్టర్లు తమ పొలాల వద్ద కేజీ వీల్స్ ను ఏర్పాటు చేసుకోవాలని రోడ్లపై తిప్పి రోడ్లు విచ్చిన్నం చేసి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో రోడ్లపై ప్రయాణించే 108 పోలీస్ వాహనాలకు అలాగే ప్రజలకు రోడ్లు చెడిపోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. విధిగా ప్రతి వాహనదారులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని పత్రాలు లేని వాహన దారులకు ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. అలాగే రోడ్లపై అతి వేగంగా ఒకరిని ఒకరు ఓవర్ టేక్ చేసుకుంటూ వెళ్ళవద్దని విధిగా నిబంధనలను పాటించాలని రాంగ్ రూట్లో వాహనాలను నడపవద్ద ని మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయేలా వ్యవహరించవద్దని విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి యూ టర్న్ తిరిగి రావాలని సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, పోలీస్ సిబ్బంది మండలంలోని అన్ని గ్రామాల ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు పాల్గొన్నారు.